## నేడు రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నిధులు

చిత్తూరు, జూన్ 19 ప్రభాతవార్త:
అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి విడత సాయంను రాష్ట్ర ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో శనివారం జమ చేయనుంది. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయంను లాభసాటిగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంను అమలు చేస్తోంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం నుండి సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ నిధులను శనివారం విడుదల చేయనున్నారు. అలాగే నియోజకవర్గాల స్థాయిల్లో ఎమ్మెల్యేలు రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు ఆన్‌లైన్ ద్వారా జమ చేయనున్నారు.

## మామిడికి గిట్టుబాటు ధర హర్షనీయం

పెనుమూరు, జూన్ 19 ప్రభాతవార్త:
నష్టాలో కూరుకుపోయిన మామిడి రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం హర్షనీయమని జిల్లా తెలుగుదేశం కార్యదర్శి, మాజీ ఎంపిపి వీరపల్లి హరిబాబునాయుడు పేర్కొన్నారు. జిల్లాలో గత ఏడాది రికార్డు స్థాయిలో మామిడి దిగుబడి అయ్యిందని, గుజ్జు ఫ్యాక్టరీల యాజమానుల స్వార్థం, నిర్లక్ష్యం కారణంగా మామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. రైతులు తమ మామిడిని ట్రాక్టర్లలో ఫ్యాక్టరీలకు వద్దకు వెళ్ళి పడిగాపులు కాసినా గుజ్జు పరిశ్రమ యాజమానులు ఏ మాత్రం కనికరం చూపలేదన్నారు. ఈ పరిస్థితుల్లో మామిడి రైతులకు సిఎం నారా చంద్రబాబునాయుడు పార్టీలకు అతీతంగా కేజీకి రూ.4 ప్రోత్సాహక ధర చెల్లించడం హర్షనీయమన్నారు.

## పసుమందలో ఫ్యామిలీ డాక్టర్

గుడిపాల, జూన్ 19 ప్రభాతవార్త:



గుడిపాల పిహెచ్‌సి డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో పసుమంద గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఉచిత వైద్యసేవలు, వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ సంధ్య వివరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం వుండటంతో వేడి నీళ్ళను సేవించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ బాల సూర్యనారాయణ, హెల్త్ సూపర్‌వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సుందరేశం, వైద్య సిబ్బంది, ఆశాలు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## బిసీలను ప్రభుత్వాలు అణచివేస్తున్నారు : బోడే

గుడిపాల, జూన్ 19 ప్రభాతవార్త:



భారతీయ చైతన్య యువజన పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో బిసిఐ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల బిసివై పార్టీ నాయకులు ఈశ్వర్‌రావు యాదవ్, దొడ్డ శోభన్ యాదవ్‌ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ బిసీల ఐక్యత కోసం బిసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ ఎల్లప్పుడు తన గళంను విప్పుతారన్నారు. బిసీలను బానిసలుగా వుంచుకుని వారికి ఎలాంటి సమన్యాయం కల్పించకుండా ప్రభుత్వాలు అణచివేస్తున్నాయన్నారు. తమ అధినే ఆధ్వర్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో బిసివై పార్టీ కొత్త ఒరవడి సృష్టించనుందన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసివై నాయకులు గజేంద్ర, సుధాకర్, సుబ్రమణ్యం, బండపల్లి, గజేంద్రయాదవ్, గోపాల్ మండడి, నాగార్జున, ప్రకాష్, జగదీష్, గంగా రాధిక తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం

పలమనేరు రూరల్, జూన్ 19 ప్రభాతవార్త:
పలమనేరు నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అయిన వెంకటపతి నాయుడు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలమనేరు నియోజకవర్గం జంగాలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటపతి నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని పలమనేరు నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. ఇందులో భాగంగా పలమనేరు కార్ స్టాండ్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల యూనియన్ నాయకులు, వేలయుగం, రాధాకృష్ణ, ఆదిశంకర్, నౌషద్ భాష, పలని, సాగర్ సతీషు, తదితరులు పాల్గొని పుట్టినరోజు కేకును పలువురికి పంచిపెట్టారు. అలాగ వెంకటపతి నాయుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు.

## జలధార పనులు నాణ్యతతో చేపట్టాలి: ఎంపీడీ

పెద్దపంజాణి జూన్ 19 ప్రభాతవార్త:



జలధార పథకంలో భాగంగా నిర్మిస్తున్న సప్లైచానల్ పనులను నాణ్యతతో చేపట్టాలని ఎంపీడీఓ బాలాజీ సూచించారు. శుక్రవారం మండలకార్యాలయంలంలో జలధారపనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. భూగర్భజలాల పెంపుకు చెరువుల పరిరక్షణకు జలధార కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. పనుల్లో నాణ్యతప్రమాణాలు ఉండాలని ఆయన ఆదేశించారు. అనంతరం వీరపల్లి పంచాయతీలో ఆయన పర్యటించి తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే పారిశుధ్య పనులను సైతం గ్రామంలో పరిశీలించి పలుసూచనలు చేశారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేద్రాన్ని తనిఖీచేశారు. కార్యక్రమంలో ఏపీఓ మురగేష్, ఉపాది సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు

పెనగలూరు, జూన్ 19 ప్రభాతవార్త:




రైల్వే కోడూరు నియోజకవర్గం, పెనగలూరు మండలం చక్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పోలిన మునెమ్మ స్మారక సంస్థ ద్వారా మార్చి, 2026లో జరగిన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించడం జరిగింది. ప్రతి ఏటా పదవ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సంస్థ కు చెందిన సభ్యులు తుంగా రామాంజులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాల కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కాకర్లవారిపల్లి కి చెందిన పారిశ్రామిక వేత్త మన్నూరు చలపతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ట్రస్ట్ మూలధనం నుండి వచ్చిన వడ్డీ మొత్తంలో ఇరవై వేల రూపాయలను విద్యార్థులు యస్. మోక్షిత్, కె.పావని, పి.ఓబుల్ రెడ్డి, ఎ.భాను ప్రకాష్, సి. ద్రాక్షాయణి, యస్. సర్వజ్ఞ ల తల్లి దండ్రులకు అందించారు. అలాగే మరొక అతిధి కట్టా బాలాజీ సైన్స్ ల్యాబ్ కొరకు మెటీరియల్ అందిస్తానని అన్నారు. ట్రస్ట్ వారు విద్యార్థులకు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీకాంత్, వెంకటేశ్వర్ రావు, హరి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హరి ప్రసాద్, అన్వర్ బాష, ప్రసాద్, సుదర్శన్, మహేంద్ర, శివ నరసింహులు, ప్రమీల, కృష్ణ కుమారి, పరిమళ, శ్రీదేవి, షబాన పాల్గొన్నారు.

## మంగంపేట అభివృద్ధి పనులపై...
### విచారణ చేపడుతున్న అధికారులు

ఓబులవారిపల్లి, 19 జూన్ ప్రభాతవార్త :



కడప జిల్లా నుంచి తిరుపతి జిల్లాలోకి అనుసంధానమైన రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామపంచాయ తీలో అభివృద్ధి నిధులు దుర్వినియోగంపై జిల్లా ఉన్నతాధికారులు పంచాయతీ రాజ్ జెడి సాంబశివారెడ్డి బృందం శుక్రవారం మంగంపేట గ్రామపంచాయతీలో జరిగిన పనులను పరిశీలించారు. సీసీ రోడ్లు. మరియు మెటల్ రోడ్డు, పి ఆర్ నిధులు జరిగిన పనులను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు సేకరించారు. నిధులు దుర్వినియోగంపై ఆరా దీశారు. పూర్తి రికార్డులను గతంలో సీజ్ చేసినప్పటికీ ఆ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించడం జరుగుతుందన్నారు. వారం రోజులు ఈ తనిఖీలు నిర్వహించి నిజానిజాలు తెలుసుకొని అవినీతిపై ఆరా తీసి చర్యలు తీసుకుంటామని వారు సూచించారు. పనులపై లోతైన విచారణ చేపట్టి జిల్లా యంత్రాంగం అన్ని విధాల చర్యలకు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ అధికారులు ఇరిగేషన్ అధికారులు స్థానిక ఎంపీడీవోలు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## హరితరాయబారులకు యూనిఫాం,సామగ్రి పంపిణీ



శాంతిపురం, జూన్ 19 ప్రభాతవార్త:
మండలంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న యాభైమంది హరిత రాయబారులకు లక్ష రూపాయల విలువ చేసే యూనిఫా ం, రెగ్జిన్లు, షూలు, గ్లౌజులు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్ తెలిపారు. స్వర్ణకుప్పం-స్వచ్ఛ శాంతిపురం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న హరిత రాయబారులు ప్రతి ఇంటినుంచి చెత్తను సేకరిస్తూ మండలంలోని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర వహిస్తున్నారన్నారు. ఐవిఆర్ఎస్‌లో సైతం వీరి పనితీరుపై ప్రజల్లో సంతృప్తి స్థాయి బాగుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు స్వాతి, శివశంకరయ్య, నేతలు బసవరాజు, కేదార్‌నాథ్, రమేష్, జయరాజ్, కుమార్ పాల్గొన్నారు.

## రేపు అంతర్జాతీయయోగా దినోత్సవం

శాంతిపురం, జూన్ 19 ప్రభాతవార్త:
శాంతిపురం మండలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ప్రేమ్‌రాజ్‌కుమార్ తెలిపారు. ఇదివరకే మండలంలో 14000మంది యోగా కొరకు నమోదు చేసుకున్నారన్నారు. వీరికి 114 కేంద్రాల్లో 340మంది శిక్షకుల ద్వారా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, స్వర్ణగ్రామ కార్యాలయాలు, ఇతర ప్రాంతాల్లో యోగా కార్యక్రమాల నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు, నేతలు, విద్యార్థులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మిట్టపల్లి చెరువు సుందరీకరణ పనులు మొదలు

రామకుప్పం, జూన్ 19 ప్రభాతవార్త :



స్థానిక మిట్టపల్లి పెద్ద చెరువు సుందరీకరణ పనులు ప్రారంభించినట్లు టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ తెలిపారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో 40లక్షలతో చెరువులో అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పచ్చనిచెట్లు, మినీ పార్కు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. నేతలు సులోచన గుర్రప్ప, పత్ర నారాయణ, రఘు, పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక

రామకుప్పం, జూన్ 19 ప్రభాతవార్త :
మండలంలోని ఆనిగానూరు హైస్కూల్‌లో చదువుతున్న అరుణ్‌కుమార్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి సైన్స్ ప్రాజెక్టుకు ఎంపికైనట్లు హెచ్ఎం ఆదిశేషయ్య తెలిపారు. గ్రీన్‌హౌస్ మానిటరింగ్, కంట్రోలింగ్ సిస్టం అనే ప్రాజెక్టును చేపట్టిన అరుణ్‌కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయుడు ఉమాపతి, గోపీనాథ్, లక్ష్మీదేవి, ఎస్ఎంసి ఛైర్మన్ బీరప్ప, మాజీ రెస్కో డైరెక్టర్ బీరప్ప రామూర్తి విద్యార్థిని అభినందించారు.

## ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల బస్సుల తనిఖీ

శాంతిపురం, జూన్ 19 ప్రభాతవార్త:



జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులను రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ తనిఖీ చేశారు. స్థానిక టేలర్ స్కూల్ గ్రౌండ్‌లో బస్సులను రప్పించి వాటి ఫిట్‌నెస్, భద్రత పరికరాలు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనపత్రాలు తదితరాలను ఎస్సై పరిశీలించారు. అలాగే విద్యార్థుల భ ద్రతకు తగు ప్రాధాన్యత ఇవా ్వలన్నారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలుపాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే యాజమాన్యాలు, వాహన డ్రైవర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చెట్టుకు ఉరేసుకుని డ్రైవర్ ఆత్మహత్య!



కుప్పం, జూన్ 19 ప్రభాతవార్త :
స్థానిక డికెపల్లి స్మశాన వాటిక సమీపంలో ఓ చెట్టుకు ఉరేసుకుని డ్రైవర్ ఆత మ్మహత్య చేసుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ చక్రపాణి తెలిపారు. బెంగళూరుకు చెందిన స ంపంగిరామ్ డ్రైవర్‌గా అక్కడే పని చేసేవాడన్నారు. స్థానిక డికెపల్లిలో ఉన్న తన అక్క వారింటికి అప్పుడప్పుడూ వచ్చేవాడన్నారు. ఈనేపథ్యంలో తన అక్క ఇంటికి వచ్చిన అతను తన బ్యాగు, సెల్‌ఫోన్‌ను అక్కడే పెట్టేసి బయటకు వచ్చేశాడని తాను చనిపోతానని అంత్యక్రియలు జరపాలని రికార్డు సైతం ఫోన్‌లో చేసినట్లు తెలిపారు. ఇంటినుంచి వచ్చేసిన రామ్ చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ కలహాలే ఈఘటనకు కారణమని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు సీమంతం

చిత్తూరురూరల్, జూన్ 19 ప్రభాతవార్త:



మాస మహిళా దినోత్సవంను పురస్కరించుకొని తల్లిలేని గర్భిణీ స్త్రీలకు సత్యసాయి సేవాసమితి మహిళా సభ్యులచే సీమంతంను నిర్వహించినట్లు సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు ఎస్ మధుసూదనం తెలిపారు. శుక్రవవారం ఉదయం ప్రభుత్వా సుపత్రిలో మహిళా సభ్యులచే ప్రసవించిన బాలింతలకు చిన్న పిల్లల దుస్తులు, నాప్కిన్స్, స్వామి విభూది ప్రసాదంలను అందజేసారు. సాయంత్రం వేదపఠనం, లక్ష్మీపూజలననంతం గర్భిణీ స్త్రీలకు శాస్త్రోక్తంగా మహిళా సభ్యులు అనురాధమ్మ, భువనేశ్వరి, సావిత్రి వాసవిలచే చీరలు, గాజులు, పసుపు కుంకుమ, పండ్లు, పూలు, ప్రోటీన్ ఫుడ్స్, ఐదు రకాలైన అన్నప్రసాదములు లెమన్, పెరుగన్నం, పులిహోర, మామిడి, కరివేపాకు అన్నంలను అందచేసినట్లు మధుసూదనం తెలిపారు.

## క్రీడాపాఠశాల ప్రవేశం కొరకు ఎంపిక పోటీలు

చిత్తూరురూరల్, జూన్ 19 ప్రభాతవార్త:
కడప జిల్లా డా.వైఎస్ఆర్ క్రీడాపాఠశాల నందు 4 నుంచి 6వ తరగతి విద్యార్థులకు 2026-27 విద్యాసంవత్సరం ప్రవేశం కొరకు జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వెబ్‌సైట్‌నందు రిజిస్టర్ చేసుకొన్న విద్యార్థులు ఈనెల 24వ తేది తమ బర్త్‌సర్టిఫికేట్, ఆధార్, స్టడీసర్టిఫికేట్‌లతో చిత్తూరులోని డియస్ఏ క్రీడామైదానంకు హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు జిల్లా క్రీడాప్రాధిక సంస్థ చిత్తూరు కార్యాలయం నందు పనివేళలలో సంప్రదించాలని కోరారు.

## రైతులను ఆదుకునేది కూటమి ప్రభుత్వమే

-తోతాపురికి మద్దతు ధర ప్రకటనపై హర్షం
-సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

చిత్తూరురూరల్, జూన్ 19 ప్రభాతవార్త:



రాష్ట్రంలో రైతులను ఆదుకునేది కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు మాత్రమేనని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పేర్కొన్నారు. రైతులకు కష్టాలు ఎదురైనా ప్రతిసారి నేనున్నానంటూ ముఖ్యమంత్రి సత్వర ఉపశమనచర్యలు తీసుకుంటు న్నారనీ, జిల్లాలో మామిడి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో తోతాపురి మామిడి టన్నుకు రూ.4వేలు మద్దతు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ.. మామిడి రైతులతో కలసి ఎమ్మెల్యే, కూటమి పార్టీల నాయకులతో కలసి శుక్రవారం సాయంత్రం కట్టమంచి మామిడి మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోడి, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలతో ర్యాలీగా వెళ్లి పాలాభిషేకం చేసారు. పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో గత ఏడాదిలానే ఈ ఏడాది మామిడికి గిట్టుబాటు ధర లభించలేదని, అటు పరిశ్రమలు నష్టాలతో రైతులకు మంచి ధర ఇవ్వలేకపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం కేజికి రూ. 4చొప్పున మద్దతు ధర ప్రకటించడం మామిడి రైతులకు ఎంతో ఉపశమన కలిగించిం దన్నారు. మామిడి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా రెండో ఏడాది మామిడికి మద్దతు ధర ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రికి, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెంనాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మామిడి రైతులకు మద్దతు ధర లభించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌కు స్థానిక రైతులు, నాయకులు దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఝాన్సీ వెంకటేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, తెదేపా చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు పురిమిట్ల కుమారి, మార్కెట్‌కమిటీ వైస్‌ఛైర్మెన్ అను, రైతు సంఘ నాయకులు, కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, జూన్ 19 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వా మివారి దేవస్థానంలో అమలవు తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకా నికి ఓ భక్తుడు బుధవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు తిరుపతికి చెందిన రవీంద్రరెడ్డి అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రయోగశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి విరాళం

ఐరాల, జూన్ 19 ప్రభాతవార్త:



ఐరాల ప్రభుత్వ పాఠశాలలోని భౌతిక శాస్త్ర ప్రయోగశాల అభివృద్ధికి పాఠశాల పూర్వ విద్యార్థి శుక్రవారం 60 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఐరాల ప్రభుత్వ పాఠశాలలో 1953-59లో చదువుకున్న పూర్వ విద్యార్థి రాయదుర్గం నరసింహం అనే వ్యక్తి పాఠశాలలోని భౌతిక శాస్త్ర ప్రయోగశాల అభివృద్ధి కోసం ఈమొత్తాన్ని అందజేశారు. దాత విరాళ మొత్తాన్ని నగదు రూపంలో పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు సీతాపతినాయుడు, కోశాధికారి రమేష్‌బాబు, కార్యవర్గ సభ్యులు హరినాథగుప్తాల ద్వారా కళాశాల ప్రిన్సిపాల్ బేబీశ్వర నాయుడుకు అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాయదుర్గం నరసింహం సేవాభావం అందిరికి ఆదర్శప్రాయమని తెలిపారు.

## 23న కాణిపాకం ఆలయంలో హుండీల లెక్కింపు

కాణిపాకం, జూన్ 19 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఈనెల 23న హుండీల కానుకలను లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. ఉతయం 7 గంటలకు స్థానిక ఆస్థాన మండపంలో యూనియన్ బ్యాంకు వారిచే జరిగే హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని సూచించారు.

## గవర్నర్‌ను కలసిన ద్రవిడ వర్సిటీ వి.సి.




కుప్పం, జూన్ 19 ప్రభాతవార్త
రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ద్రవిడ వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎల్‌సి మల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్సిటీలో గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న మూడవ సా ్నతకోత్సవం నిర్వహణపై చర్చించారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో నిర్వహించాలనుకుంటున్నట్లు ఇందుకు తప్పక హాజరు కావాలని గవర ్నర్‌ను కోరారు. అలాగే వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి, పరిశోధన విషయాలు, అకడమిక్ వ్యవహారాలపై గవర ్నర్‌కు వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్ పాల్గొన్నారు

## గ్రామాల్లో పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు

కుప్పం, జూన్ 19 ప్రభాతవార్త:



ప్రభుత్వం ఆదేశాలతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టేలా చర్యలు చేపట్టినట్లు ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని గోనుగూరు పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇ-ఆటోల ద్వారా హరిత రాయబారులు చెత్త సేకరణ తీరును నేరుగా ఇళ్ల వద్దకే వెళ్లి పరిశీలించారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో ముమ్మర ంగా పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులకు సైతం ఈ విషయ ంగా తగు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రజలు కూడా రోడ్లపై చెత్తను పడేయరాదని పంచాయతీ చెత్త సేకరణ ఆటోల్లో మాత్రమే చెత్తను వేయాలని కోరారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

కుప్పం, జూన్ 19 ప్రభాతవార్త:




ఎఐసిసి అగ్రనేత, పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కుప్పంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఆవుల గోపి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆవులగోపి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉచిత విద్యుత్‌ను రైతులకు అందించిందని, ఆరోగ్యశ్రీపథకం అమలు చేసిందన్నారు. అలాగే రైతులకు రుణమాఫీ, ఉపాధిహామీ పథకాలు అమలు చేసిందన్నారు. కుప్పంలో ప్రభుత్వ డిగ్రీ, ఐటిఐ కళాశాలలు వచ్చాయన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను మరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు ప్రకాష్, రోహిణప్ప, మునస్వామి, కృష్ణప్పగౌడు, నంజుండప్ప, నిజాముద్దీన్, సుబ్రమణ్యం, నాగరాజు, ఇర్ఫాన్, సుందరమూర్తి, కృష్ణమూర్తి, వెంకటేష్, రంగప్పగౌడు, పళని, మునికుట్టి, మురళి, సుబ్రమణ్యం, మురుగేష్, వేణు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో కెడిసి విద్యార్థుల హవా

కుప్పం, జూన్ 19 ప్రభాతవార్త :



తిరుపతి ఎస్వీయు విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో కుప్పం డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారని కాలేజ్ ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్ తెలిపారు. బికాం(సిఎ)లోఉమ 9.09పాయింట్లు, నమిత 8.92, బిఎస్సీ(కెమిస్ట్రీ)లో స్వర్ణ 9.02, పావని 8.83పాయింట్లు, బిసిఎలో ధరణి 8.68, హేమలత 8.45పాయింట్లు సాధించారన్నారు. అలాగే బిబిఎలో హేమలత 8.51, దేవ వర్షిణి 8.03, బిఎస్సీ(సిఎస్)లో భరత్ 8.48, ఇమాన్ 8.19 పాయింట్లతో కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు. ఈసందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్ పర్సన్ శాంత నాగరాజ్, వైస్ ఛైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రామకుప్పంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

– ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు

కుప్పం, జూన్ 19 ప్రభాతవార్త:



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గ స్థాయిలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కార్యక్రమంను రామకుప్పంలో శనివారం నిర్వహిస్తున్నట్లు ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు తెలిపారు. రైతుల ఖాతాల్లో 7వేల నగదు జమ అవుతుందన్నారు. రామకుప్పం పోలీస్ స్టేషన్ ఎదుట మధ్యాహ్నం 2గంటలకు జరిగే సభకు పెద్ద ఎత్తున కూటమి నేతలు, రైతులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. రైతులకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభంలో రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## సంచార జాతులకు డిఎన్టి సర్టిఫికెట్ ఇవ్వాలి



వెంకటగిరి, జూన్ 19 ప్రభాతవార్త: సంచార జాతుల వారికి డిఎన్టి సర్టిఫికెట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల స్థితిగతుల అధ్యయనం మరియు రిజర్వేషన్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిసి డెడికేటెడ్ ప్రత్యేక కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కార్యాలయం నందు, సంబంధిత కులాల ప్రతినిధుల ద్వారా సమస్యలు తెలుసుకుని, వినతి పత్రాలను స్వీకరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత సంచార జాతుల మండలి రాష్ట్ర కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం దేశవ్యాప్తంగా ఉన్నటువంటి సంచార జాతుల యొక్క స్థితిగతులను అధ్యయనం చేయుట కొరకు అఖిలభారత సంచార జాతుల అభివృద్ధి మండలి వ్యవస్థాపకులు పద్మశ్రీ దిక్కు రామ్‌జీ ఇదాతేని చైర్మన్‌గా నియమించి దేశవ్యాప్తంగా పర్యటించి ఇదాతే కమిషన్ ఇచ్చినటువంటి నివేదిక సూచనల ప్రకారం సంచార జాతుల వర్గాల వారు ఆర్థిక అభివృద్ధి విధంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. సంచార జాతుల వారికి డిఎన్టి సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.

## మంత్రిపై విమర్శలు చేసిన అమరనాథ్‌పై చర్యలు తీసుకోవాలి



వెంకటగిరి, జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర హోంశాఖ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గుడి అమర్నాథ్ చేసిన విమర్శలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గద్దల మునయ్య తెలిపారు. రాష్ట్రంలో ఈ మధ్య పోలీసులు వారు చేసిన విచక్షరహిత చర్యలువలన విజయ వాడ నగరంలో కృష్ణాలంక పోలీస్ స్టేషన్ పరిధిలో సాయి కృష్ణ లాకప్ డెత్ సంఘటన ప్రజలు మరవకముందే వరుస సంఘటనలతో దళిత యువకుడు పేరు పోగు క్రాంతి కుమార్ సూసైడ్ ఆత్మహత్య సంఘటనలు ఈ వ్యవస్థలో అనగారిని వర్గాల పట్ల ఉన్న వివక్షతకు నిదర్శనం రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఫ్రెండ్లీ పోలీస్ పోయి పోకిరి పోలీసులు తయారైనది అనటానికి ఈ సంఘటనలే నిదర్శనం అన్నారు. ఇలాంటి సంఘటనలు మానవ హక్కుల రాజ్యాంగ ఉల్లంఘన కింద వస్తుంది అని తెలిపారు. అందువలన రాష్ట్రంలో ఇకనైనా పోలీస్ వ్యవస్థ నేర సంఘటనల నేరస్తులు పట్ల చట్టం పరిధిలో, న్యాయస్థాన పరిధిలో సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇటీవల పోలీస్ లకే బాస్ అయినటువంటి హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత మీద ఘాటైనా విమర్శలు చేసిన గుడివాడ అమరనాథ్ రెడ్డి పై తగిన చర్యలు తీసుకొని ఏ మహిళా జోలికి పోకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవలన ప్రజా సంఘాల డిమాండ్ చేసాయి.

## బిఎస్ఎన్ఎల్ సేవలను విస్తృతం చేయాలి

**- జిఎంను కోరిన...టీఏసి సభ్యులు చిట్టేటి హరికృష్ణ**



వెంకటగిరి, జూన్ 19 ప్రభాతవార్త: బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సేవలను విస్తృతం చేయాలని జిల్లా టెలికం సలహామండలి సభ్యులు చిట్టేటి హరికృష్ణ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. బిఎస్ఎన్ఎల్ సేవలో గ్రామాలకు కూడా అందించాలని సూచించారు. విద్యార్థులకు ఫోర్ జి నెట్‌వర్క్ సేవలో చేయాలని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సేవలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పలు సూచనలతో జి అమ్మకు వినతి పత్రం అందజేశారు.

## శ్రీ చెంగాలమ్మ దేవస్థానంలో యోగా దినోత్సవం



సూళ్లూరుపేట, జూన్ 19 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాలమ్మ దేవస్థానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం దేవస్థాన ప్రాంగణంలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థాన కమిషనర్ బి ప్రసన్నలక్ష్మి పర్యవేక్షణలో యోగ గురువు నూతలపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది,దేవస్థానానికి వచ్చిన భక్తులచే ధ్యానము, ప్రాణాయం, యోగాసనాలు సంబంధించి శిక్షణ ఇచ్చారు. యోగాను ఈ ఒక్క రోజుకే పరిమితం చేయకుండా ప్రతినిత్యం యోగాను చేయాలని కమిషనర్ బి. ప్రసన్నలక్ష్మి సూచించారు. యోగాతో మానసిక ప్రశాంత, అనారోగ్యాల బారిన పడకుండా సుఖ ప్రదమైన జీవనాన్ని గడపవచ్చునని అని చెప్పారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యపానం నిషేధం : ఎక్సైజ్ సీఐ



వాకాడు, జూన్ 19 ప్రభాతవార్త: ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో పర్మినెంట్ షాపుల్లోనే ప్రతి ఒక్కరికి మద్యం తాగేందుకు పర్మినెంట్ రూములు అనుమతి ఇవ్వామని, బహిరంగ ప్రదేశాల్లో గాని, ఖాళీ ప్రదేశాలలో గాని, బయట షాపుల్లో గాని మద్యపానం చేవించడం నిషేధమని ఎక్సైజ్ శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వాకాడు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎక్సైజ్ సర్కిల్ పరుగులోని ఉన్న మద్యం షాపులతో పాటు తెరిగేందుకు పర్మినెంట్ షాపులను ఆయన పరిశీలించారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి షాపు వద్ద మద్యపాన ప్రియులకు పర్మినెంట్ షాపులోనే మద్యం తాగాలని, బహిరంగ ప్రదేశాల్లో తాగితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని మద్యపాన ప్రియులకు తెలియజేశారు. మద్యపాన ప్రియులు పర్మినెంట్ షాపులోనే తాగి వెళ్లాలని, బయట ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పర్మినెంట్ షాపుల్లో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని షాపుదారులకు తెలియజేశారు. ఆయన వెంట ఎక్సైజ్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా సాగుతున్న సర్ ఇంటింటా సర్వే



వెంకటగిరి, జూన్ 19 ప్రభాతవార్త: పట్టణంలో సర్వే పారదర్శకంగా సాగుతోంది. బిఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల దరఖాస్తులను పంపిణీ చేస్తున్నారు. 20వ వార్డులో బిఎల్ఎ జాస్మిన్ సర్ సర్వే నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ కె మల్లీశ్వరి, విఎల్‌వో కే సతీష్‌లు ఫారాలను పంపిణీ చేశారు. పారదర్శకంగా సర్ సర్వే నిర్వహిస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ మల్లీశ్వరి తెలిపారు.

## నేడే పిఎం కిసాన్ నిధులు జమ

- వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్ చిట్టమూరు, జూన్ 19, ప్రభాతవార్త రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ నిధులు శనివారం విడుదల కానున్నట్లు మండల వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్ తెలిపారు. గూడూరు షాది మందిర్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొంటారని ఆయన తెలియజేశారు. 2026-27 సంవత్సరానికి గాను అన్నదాత సుఖీభవ నిధులతోపాటు పీఎం కిసాన్ 23వ విడత నిధులను విడుదల చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. చిట్టమూరు మండల పరిధిలోని 23 పంచాయతీల పరిధిలో ఉన్న 4188 రైతులకు మూడు కోట్ల 33 లక్షల రూపాయల నిధులు విడుదల కానున్నట్లు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే... ప్రజా దర్బార్ ఎమ్మెల్యే



నాయుడుపేట, జూన్ 19 ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా అమలు చేస్తున్న ఒక నెలఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాయుడుపేటలోని అంబేద్కర్ భవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన 95 అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎమ్మెల్యే పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో 30 రోజులలోగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శ కంగా అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమా న్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేందర్‌రెడ్డి, నాయుడుపేట తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, నాయుడుపేట రూరల్ టీడీపీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, పలువురు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## శ్రీ వెంకటేశ్వర స్వామికి కుంభాభిషేకం



వాకాడు, జూన్ 19 ప్రభాతవార్త: వాకాడు మండలం కల్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలోని నూతనంగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ 41 రోజులు కావడంతో ఆలయ ధర్మకర్త దువ్వూరు జనార్దన్ రెడ్డి ఘనంగా కుంభాభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి వారిని అలంకరణముల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ముఖ్యంగా కుంభాభిషేకం వేడుకల్లో ఆయన కుటుంబ సభ్యులతో హోమగుండంతో పాటు, ఆయన స్వహస్త చేతులతో కలశంతో వేద పండితుల మంగళ హారతులతో గుడి చుట్టూ తిరిగి ప్రత్యేక పూజలు చేపట్టారు. పూజ అనంతరం దైవ ప్రసాద సంకల్పం నుంచి పనిచేసిన అభిమానులకు, భక్తులకు పేరుపేరునా కుంభాభిషేకం వేడుకల్లో కండువా కప్పి ఘనంగా సత్కరించారు, చుట్టుపక్కల గ్రామాలను నుండి వచ్చిన భక్తులతో పాటు, మహిళలు కూడా ఆలయంలోని సంకీర్తనలు, పాటలు పాడారు, వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదలతో పాటు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కుంభాభిషేక వేడుకలలో చంద్రభూషణ్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, గంగాధర్‌రెడ్డి, శ్రీహరి, సురేష్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్ పట్టివేత

**- కేసు నమోదు చేసిన ఎక్సైజ్ సీఐ**



వాకాడు, జూన్ 19 ప్రభాతవార్త: అక్రమంగా మద్యం బాట్లు నిల్వ ఉంచి అధిక ధరలతో అమ్ముతున్న మహిళలను అరెస్టు చేశామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. ఆయన వివరాలు మేరకు శుక్రవారం చిట్టమూరు మండలం ఈశ్వరవాక గ్రామంలోని భారతి ఇంట్లో అక్రమంగా మద్యం బాటిల్ నిలువ ఉంచి అధిక ధరలతో అమ్ముతున్నారన్ని స్థానిక ప్రజలు సమాచారం మేరకు వెళ్లి విక్రమ్ నిల్వ ఉంచిన తొమ్మిది బాటలను ఫ్రీజ్ చేసి ఆమెపై కేసు నమోదు చేసామన్నారు ఆయన వెంట ఎక్సైజ్ ఎస్సైతో పాటు కానిస్టేబుల్ రాధాకృష్ణ, కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, పోలయ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

**- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి**



నాయుడుపేట, జూన్ 19 ప్రభాతవార్త: భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంసెంటివ్ రివిజన్(సర్) 2026 కార్యక్రమంలో ప్రతి ఒక్క ఓటరు భాగస్వామ్యం కావాలని నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మాజీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలవేటి సంజీవయ్య ఆదేశాల మేరకు శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని ఆర్ముగం నగర్ సచివాలయ పరిధిలోని 68వ బూత్‌లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేశారు. ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ విష్ణు గౌతమ్, బల్లి బెనహర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయకస్వామి మహోత్సవ కుంబాభిషేకం



నాయుడుపేట, జూన్ 19 ప్రభాతవార్త: నాయుడుపేట మండలంలోని మడఫలం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు 12వ వార్షికోత్సవ మహాకుంభాభిషేక పుష్కరవత్సర ప్రయుక్తే మహా సంప్రోక్షణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ఒక ప్రకటనలో తెలియజేశారు. జూన్ 22 సోమవారం ఉదయం 6:00 గంటల నుండి గణపతి పూజ, పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, ఋత్విగ్వరణం అనంతరం పూజలు, హోమములు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 23 మంగళవారం ఉదయం 6:00 గంటల నుండి గణపతి పూజ, చతుస్థానార్చనలు, గణపతి, దక్షిణామూర్తి మూలమంత్ర జపం, సకల దేవతల హోమములు, నైవేద్య నివేదన, తీర్థప్రసాద వితరణ అనంతరం మధ్యాహ్నం, రాత్రి వేళల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. జూన్ 24 బుధవారం ఉదయం 6:00 గంటల నుండి యాగమండప ఆరాధనలు, మూలమంత్ర హోమములు అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగునుంది. అలాగే 23 మంగళవారం రాత్రి 8:00 గంటలకు నెల్లూరు శ్రీను ఈవెంట్స్ ఆధ్వర్యంలో మెగా మ్యూజికల్ ఈవెంట్ నిర్వహించనున్నారు. ఈటీవీ పాడుతా తీయగా ఫేమ్ సింగర్ నవీన్ బృందం వారి సినీ సంగీత విభావరి కార్యక్రమం, ఈటీవీ ఢీ అండ్ శ్రీదేవి డ్రామా కంపెనీ ఫేమ్ కరిముల్లా బృందం సినీ సంగీత విభావరి కార్యక్రమాలు అతను వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి అనుగ్రహాన్ని పొందగలరని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఒక ప్రకటనలో కోరారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



పులిచెర్ల, జూన్ 19, ప్రభాతవార్త: ధర లేక నష్టపోతున్న తోతాపురి మామిడి రైతులకు అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో ఈ ఏడాది కూడా కిలోకు రూ.4 చొప్పున ప్రోత్సాహం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఇందుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో గోపి నాయుడు, ఎంపీటీసీ మునికృష్ణమనాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాగర్ నాయుడు, మనోహర్ శెట్టి, గునిగింటి బాబు, లోకనాథ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, సురేందర్ నాయుడు, రవి నాయుడు, మోహన్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు ఎన్ఆర్ఐ అండ



పెళ్లకూరు, జూన్ 19, ప్రభాతవార్త: కానూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నెలవల. ప్రసాద్ యాదవ్ ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించిన విషయం తెలిసిందే. ఆ సందర్భంలో పెళ్లకూరు గ్రామానికి చెందిన పేరం. మధుసూదన్ నాయుడు కుమారుడు పేరం.వెంకట తేజ నాయుడు ఎన్ ఆర్ ఐ (యుఎస్ఏ) నెల వల ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటానని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పి 4 పథకంలో భాగంగా శుక్రవారం నెలవల ప్రసాద్ యాదవ్ కుమారుడు నెలవల సాత్విక్‌ను నాయుడుపేట పట్టణంలోని వేమ హైస్కూల్లో చేర్పించి విద్యా సంవత్సరానికి సంబంధించిన ఖర్చులు, స్కూల్ ఫీజులు తానే భరిస్తానని స్కూల్లో చేర్పించడం జరిగింది. నెలవల ప్రసాద్ కుటుంబం తమ కుమారుడు చదువుకు అండగా నిలబడ్డ వెంకట తేజకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలవల. ప్రసాద్ కుటుంబ సభ్యులతో పాటు పేరం. మధుసూదన్ నాయుడు చిల్లకూరు పిఏసిఎస్ చైర్మన్ కే.గోపాల్ కృష్ణ, పాల్గొన్నారు.

## తిరుపతిలో గ్రంథాలయ అధికారులకు సత్కారం

**-ఉత్తమ సేవలకు పురస్కారాలు - వేసవి విజ్ఞాన శిబిరాలకు ప్రశంసలు**



తిరుపతిరూరల్,జూన్19 ప్రభాతవార్త: వేసవిలో ఉచిత విజ్ఞాన శిబిరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రంథాలయ అధికారులను ఘనంగా సత్కరించారు. శుక్రవారం తిరుపతిలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డి దుశ్శాలతో ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రాలు, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మెన్ మాట్లాడుతూ ఏప్రిల్ 28 నుండి జూన్ 6వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని పేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థలో ఉత్తమ సేవలు అందించిన ఐదుగురు అధికారులకు పురస్కారాలు అందజేశారు. సత్కార గ్రహీతల్లో చిత్తూరు ఇన్‌చార్జ్ ఉప గ్రంథాలయ అధికారి ఎస్.ఎస్. లావణ్య, వాయల్పాడు గ్రేడ్-2 గ్రంథాలయ అధికారి పి.రమాపతి, కురబలకోట గ్రేడ్-2 అధికారి చంద్రశేఖర్ నాయక్, కుప్పం ఔట్‌సోర్సింగ్ గ్రంథాలయ అధికారి సత్యవాణిలకు రాష్ట్ర గ్రంథాలయ సంచాలకుల కార్యాలయం నుంచి వచ్చిన ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఆర్‌విఆర్ఎస్ఎస్ శర్మ, తిరుపతి గ్రంథాలయ అధికారి మీనా కుమారి, చిత్తూరు గ్రంథాలయ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధి జన్మదిన వేడుకలు




పుత్తూరు (నగరి), జూన్ 19 ప్రభాతవార్త : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధి జన్మదిన వేడుకలను నగరి పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నగరి పట్టణ, రూరల్ అధ్యక్షులు అల్లాపిచ్చై, కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షుడు రమేష్, నగరి నియోజకవర్గ కోఆర్డినేటర్ సి.కె.కార్తికేయన్ పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలో యువత, రైతులు, కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కోసం రాహుల్‌గాంధి అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య బలోపేతం కోసం ఆయన చేస్తున్న కృషి ప్రజలకు ఆదర్శప్రాయమని, ఆయనను దేశ ప్రధానిగా చూడడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, దేశయ్య, పుత్తూరు పట్టణ, రూరల్ మండలాధ్యక్షులు ఉమాశంకర్, కేశవులు, వడమాలపేట మండల అధ్యక్షుడు పురుషోత్తమ్ రెడ్డి, ఇంకా కుమార్‌రెడ్డి, సుధ, పళని తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**2029లో ప్రజాభిమానంతో...**

## దేశ ప్రధానిగా రాహుల్ పగ్గాలు చేపడతారు

**-అలిపిరిలో కొబ్బరికాయలు కొట్టిన కాంగ్రెస్ నేతలు**



తిరుపతి,జూన్ 19ప్రభాతవార్త: లోకసభ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లోనూ, వివిధ బహిరంగ వేదికలపై ప్రజా సమస్యలపైన ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ పలు కీలకమైన అంశాలను లేవనెత్తారని కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు తెలిపారు. యువ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలోని దేశ ప్రగతి, సుస్థిరిత సాధ్యమని ఆయన అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని అలిపిరి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి తమ నేత రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రజా సమస్యలపై అధికార పార్టీని నిలదీసే శక్తి సామర్థ్యాలు కలగజేయాలని ప్రార్థిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. 2029లో ప్రజాభిమానంతో భారతదేశ ప్రధానిగా రాహుల్ దేశ పగ్గాలు చేపడతారని విశ్వాసం వెలిబుచ్చుతూ ఆయనకు గౌడపేర చిట్టిబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు కంభంపాటి మురళీకృష్ణ, సుప్రజ మాట్లాడుతూ దేశంలోని సిబిఐ, ఈడి, ఎన్నికల సంఘం వంటి వాటిని అధికార పక్షం తమ రాజకీయ ప్రయోజనాల కోసం లొంగదీసుకుంటున్న వాస్తవాలను రాహుల్ గాంధీ బహిర్గతం చేసి ప్రజాస్వామ్యం పై బిజెపి చేస్తున్న దాడిని నిలదీసిన నేత అని కొనియాడారు. ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఒక బలమైన ప్రతిఘటన వ్యవస్థను నిర్మిస్తున్న నేతని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముసీనా బేగం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆమూరి కృష్ణమూర్తి, పాల మండల శివకుమార్, కార్యదర్శులు తవన్ కుమార్, మోహన్, ఉపాధ్యక్షుడు గొడుగుచింత గోపి, కార్యవర్గ సభ్యుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

## అనుభవంతో జిల్లా పోలీసు..పరిపాలన మరింత సమర్థవంతం

**-జిల్లా నూతన అదనపు ఎస్పీ శ్రీనివాసులు**



తిరుపతి,జూన్ 19ప్రభాతవార్త: అనుభవం, నిబద్ధతతో జిల్లా పోలీసు పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తానని తిరుపతి జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఆర్ల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఆయన క్రైమ్ విభాగంలో సమర్థవంతంగా సేవలందించారు. ఆయనను పరిపాలన అదనపు ఎస్పీగా బదలీ చేయడంతో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు.

## సుగుణమ్మను కలిసిన టీడీపీ యువనేత శ్రీరాజ్



**రేణిగుంట, జూన్ 19 ప్రభాతవార్త :** గాజులమండ్యం వద్ద ఎవిఈటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర బ్యూటిఫికేషన్ చైర్పర్సన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల విస్తరణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం టీడీపీ సీనియర్ యువనేత, గాజులమండ్యం మాజీ సర్పంచ్ శ్రీరాజ్ సుగుణమ్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా సేవలు, పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీరాజ్ మాట్లాడుతూ, సుగుణమ్మ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విద్య, సామాజిక సేవా కార్యక్రమా లకు ప్రాధాన్యం ఇస్తున్నారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆమె చేస్తున్న సేవలు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన పాఠశాల ప్రారంభంతో గాజులమండ్యం, పరిసర ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## రెండవ విడత...ఇంటి వద్ద వైద్యం



**తిరుపతి హెల్త్, జూన్ 19 ప్రభాతవార్త:**
ఇంటి వద్ద వైద్యం రెండవ విడత ప్రారంభించినట్లు అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవిప్రభు, అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరింటెండెంట్ డాక్టర్ మనోహర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మూర్తి ప్రోత్సాహంతో ఆధ్వర్యంలో ఎంబిహెచ్ఆర్యు నిర్వహిస్తున్న హోమ్ బేస్డ్ పాలియేటివ్ కేర్ ఎస్వీ వైద్య కళాశాలలో, ఇంప్లిమెంటేషన్ రీసర్చ్ ప్రాజెక్ట్ రెండవ విడత కార్యక్రమం చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబిహెచ్ఆర్యు నోడల్ ఆఫీసర్ డాక్టర్ సునీత సిరిగిరి, ప్రాజెక్ట్ ప్రధాన పరిశోధకులు, పాలియేటివ్ కేర్ ఇన్చార్జ్ మరియు జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ రోజా రమణి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ అనీష్, డాక్టర్ వికాస్ తదితరులు పాల్గొని హోమ్ బేస్డ్ పాలియేటివ్ కేర్కు సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఇంటి వద్ద అందించాల్సిన సంరక్షణ, నొప్పి నిర్వహణ, కుటుంబ సభ్యుల పాత్ర, అవసరమైన వైద్య సేవలపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, రోటేరియన్ డాక్టర్ సుబ్బారావు, రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోగికి వీల్చైర్, ఎయిర్ బెడ్స్ ను విరాళంగా అందజేశారు. అలాగే, చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తిరుమలలో...కనకదాసు పీఠం ఏర్పాటుకు కృషి చేయండి

- ఎస్ కే రెడ్డి కుమార్ గౌడ్ విజ్ఞప్తి



**తిరుపతి హెల్త్, జూన్ 19 ప్రభాతవార్త:**
కర్ణాటక ముఖ్యమంత్రి తిరుమల పర్యటనలో భాగంగా డీకే శివకుమార్ను తిరుమల తిరుపతి కురుబ సంఘం అధ్యక్షులురెడ్డి కుమార్గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి తిరుమలలో శ్రీ కనకదాస పీఠం, సత్రాల నిర్మాణాలకు కృషి చేయాలని, ఎస్కే రెడ్డి కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## 1.44 లక్షల ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ

**చంద్రగిరి, జూన్ 19 ప్రభాతవార్త:**



ఎటువంటి తప్పులులేని స్వచ్ఛమైన ఓటరు జాబితాను రూపొందించడంలో ప్రజలు సహకరించాలని ఆర్డిఓ రామ్మోహన్ కోరారు. మండల పరిధిలోని శానంబట్లలో శుక్రవారం ఆయన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరితో కలసి స్వయంగా ఓటరు నివాసానికి వెళ్ళి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం వేగంగా సాగుతున్నట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం లో మొత్తం 3,13,795 మంది ఓటర్లు వుండగా జూన్ 15 నుండి 19వ తేది సాయంత్రం 4 గంటల సమయానికి 1,44,906 ఎన్యూమరేషన్ ఫారాలను బూత్ స్థాయి అధికారుల (బిఎల్ఓలు) ద్వారా ఇంటింటికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇందులో అత్యధికంగా తిరుపతి రూరల్ మండలంలో 38,074, రామచంద్రాపురం 16,223, ఎర్రావారిపాళ్యం 16,896, చిన్నగొట్టిగల్లు 13,043, పాకాల 24,809, చంద్రగిరి మండలంలో 23,957, చంద్రగిరి నియోజకవర్గంలోని (తిరుపతి అర్బన్లో భాగమైన) మంగళంలో 11,904 ఫారాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఓటర్లు తమ వివరాలను పూర్తిగా నింపి, పాస్పోర్ట్ సైజు ఫోటోను జతచేసి త్వరితగతిన బిఎల్ఓలకు అందజే యాలని కోరారు. తద్వారా తప్పులులేని ఓటర్ల జాబితాను రూపొందించు కోగలమని అన్నారు. ఆర్డిఓకు బిఎల్ఓ కె.మధు ఓటర్ల వివరాలను వివరించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం



**తిరుపతి విద్య, జూన్ 19 ప్రభాతవార్త:**
ఎస్టీవీ నగర్ మున్సిపల్ పరిధిలోని న్యూ ఇందిరానగర్, పెద్ద హరిజనవాడ, ఎస్టీవీ నగర్ ప్రాంతాలకు చెందిన ఐదు అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. అలాగే తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల్లో అమలు చేస్తున్న ప్రీస్కూల్ విద్య, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, బాలల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ, చిన్నారుల్లో బాల్యదశ నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించడం ఎంతో అవసరమన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల మానసిక, శారీరక వికాసానికి బలమైన పునాది వేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ హేమవతి మాట్లాడుతూ, మూడేళ్ల నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం. జయమ్మ, గిరిజారాణి, దనమ్మ, ఎన్. జ్యోతి, హెల్పర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పీడీఏహెచ్ కోర్సు దరఖాస్తుల గడువు పొడిగింపు

**తిరుపతి విద్య, జూన్ 19 ప్రభాతవార్త:** శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని గుర్తింపు పొందిన యూనివర్సిటీ, ప్రైవేట్ యాజమాన్య కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి నిర్వహిస్తున్న రెండేళ్ల పాలిటెక్నిక్ డిప్లొమా ఇన్ యానిమల్ హజ్బెండరీ (పీడీఏహెచ్) కోర్సు ప్రవేశాలకు సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తుల గడువును పొడిగించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని దరఖాస్తుల సమర్పణ చివరి తేదీని జూన్ 20 నుంచి జూన్ 25 వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ తెలిపారు. పదో తరగతి (ఎస్ఎస్సీ)లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అర్హులైన విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రవేశాలు పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ ప్రకారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హతలు, సీట్ల వివరాలు, రిజర్వేషన్ విధానం, ఫీజు నిర్మాణం, దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాలు శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియ మే 26న ప్రారంభమైందని, సవరించిన చివరి తేదీ జూన్ 25గా నిర్ణయించినట్లు వెల్లడించారు. అలాగే దరఖాస్తులను పీడీఏహెచ్ అడ్మిషన్ పోర్టల్ ద్వారా సమర్పించుకోవచ్చని సూచించారు.

## పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాల విడుదల

**-సప్లిమెంటరీలో 83.87 శాతం ఉత్తీర్ణత -రీకౌంటింగ్కు ఈ నెల 26 వరకు అవకాశం**

**తిరుపతి విద్య, జూన్ 19 ప్రభాతవార్త:**
జిల్లాలో నిర్వహించిన పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. మొత్తం 4,556 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 3,821 మంది ఉత్తీర్ణత సాధించి 83.87 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మే 25 నుంచి జూన్ 5 వరకు నిర్వహించిన ఈ పరీక్షల్లో 2,815 మంది బాలురు, 1,741 మంది బాలికలు హాజరయ్యారు. వీరిలో 2,308 మంది బాలురు, 1,513 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. పరీక్ష ఫలితాలపై అసంతృప్తి ఉన్న విద్యార్థులకు రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్కు అవకాశం కల్పించారు. ఈ నెల 20వ తేదీ నుంచి 26వ వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## డీకే శివకుమార్ను కలిసిన...ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి విద్య, జూన్ 19 ప్రభాతవార్త:**
కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ను శుక్రవారం తిరుమలలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీవారి దర్శనం అనంతరం డీకే శివకుమార్ను కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుని కొద్దిసేపు వివిధ అంశాలపై చర్చించారు. డీకే శివకుమార్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, తిరుమల శ్రీవారి దర్శనం దేశవ్యాప్తంగా భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జాయినింగ్స్ కమిటీ సభ్యుడు ఆరణి మదన్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాస్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం



**రేణిగుంట, జూన్ 19 ప్రభాతవార్త:**
మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరకంబాడిలోని రాస్ ప్రాంతీయ కార్యాలయంలో జన శిక్షణ సంస్థ సహకారంతో 20 మంది మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాస్ డైరెక్టర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 90 పని దినాల పాటు ప్రతిరోజూ రెండు గంటల చొప్పున మహిళలకు టైలరింగ్లో శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, మహిళల ఆర్థిక సాధికారత కోసం పొదుపు, రుణ సదుపాయాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే పలు కార్యక్రమాలను రాస్ సంస్థ చేపడుతోందన్నారు. మహిళలు కుటుంబ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములై, పిల్లలకు మెరుగైన ఆరోగ్యం, విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం శిక్షణకు అవసరమైన పనిముట్లను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు మహిళలకు పసుపు, కుంకుమ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ అధికారి సుధాకర్, రాస్ అధికారులు రవి, రామానుజులు, అన్బలగన్, స్వాతి, ఉష, శంకరయ్య, ట్రస్టీలు సుధ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## విజయోత్సవ సభకు వెళ్లిన టిడిపి నాయకులు



**విజయపురం, జూన్ 19 ప్రభాతవార్త :**
చిత్తూరు పివికెఎన్ కాలేజీ మైదానం లో శుక్రవారం కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం-సంక్షేమం- అభివృద్ధిపై జరిగిన విజయోత్సవ సభకు విజయపురం మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో టిడిపి చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్రాజు, సింగిల్ విండో అధ్యక్షుడు బాబుయాదవ్, మండల మాజీ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యంరాజు, సింగిల్ విండో డైరక్టర్ వరదరాజులు ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు బోర్డు వితరణ




**విజయపురం, జూన్ 19 ప్రభాతవార్త :**
మండలంలోని కాళికాపురం ప్రాథమిక పాఠశాలకు ఆ పాఠశాల పూర్వ యాజమాన్య కమిటీ ఛైర్మన్ కె.సురేష్ రూ. 10,000 వేలు విలువ చేసే స్కూల్ నేమ్ బోర్డును మండల విద్యాశాఖాధికారులు శ్యామల, హరిప్రసాద్వర్మ చేతుల మీదుగా వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలను అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.మణి గండన్, ఉపాధ్యాయులు కె.బి.శిల్ప, వెల్ఫేర్ అసిస్టెంట్ శివానందం, సిఆర్పి హేమలత, అంగన్వాడి కార్యకర్తలు ఢిల్లీ, పాఠశాల కమిటీ మాజీ ఛైర్మన్ సురేష్, కాళికాపురం మాజీ సర్పంచ్ రమేష్, గ్రామ పెద్దలు, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా నీలిమస్ బోటిక్



**తిరుపతి విద్య జూన్ 19 ప్రభాతవార్త:**
తిరుపతిలో ఏర్పాటు చేసిన నీలిమస్ బోటిక్ను తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక అన్నమయ్య సర్కిల్లో, హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ ఎదురుగా ఏర్పాటు చేసిన షోరూమ్లో నిర్వాహకులు శైలజ, వెంకటరత్నం ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తమ వద్ద కొత్త డిజైన్లలో చీరలు, బ్లౌజ్ డిజైన్లు, లెగ్గిన్స్, డ్రెస్సులు, కుర్తీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ప్రత్యేక డిజైన్లను సిద్ధం చేసి అందించగలమని చెప్పారు. ఇప్పటికే తిరుపతిలోని శ్రీనివాసపురంలో తొలి బ్రాంచ్ విజయవంతంగా కొనసాగుతోందని, వినియోగ దారుల ఆదరణతో సేవలను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో అన్నమయ్య సర్కిల్ వద్ద రెండో బ్రాంచ్ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఒక నెలపాటు ప్రతి కొనుగోలుపై 30 శాతం రాయితీ (డిస్కౌంట్) అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మూడో విడత ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలి



**తిరుపతి విద్య, జూన్ 19 ప్రభాతవార్త:**
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిర్వహణలోని శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో రెండో విడత ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబు తెలిపారు. శుక్రవారం రెండో విడత మూడో రోజు వివిధ గ్రూపుల్లో 29 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు రెండో విడతలో మొత్తం 103 మంది విద్యార్థులు కళాశాలలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీటీడీ ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆసక్తి చూపుతూ కళాశాలలో చేరుతున్నారని చెప్పారు. మూడో విడత ప్రవేశాల ప్రక్రియ ఈ నెల 24, 25, 26 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కు ఆసక్తి ఉన్న గ్రూపుల్లో చేరాలని సూచించారు. ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబు తెలిపారు.

## పెట్ కేర్ రంగంలో దూసుకెళ్తున్న తిరుపతి

**తిరుపతి విద్య, జూన్ 19 ప్రభాతవార్త:**
భారతదేశంలో పెట్ యాజమాన్యం నుంచి పెట్ పేరెంటింగ్ వైపు ప్రజల అభిరుచి మారుతుండగా, మెట్రో నగరాల వెలుపల వేగంగా అభివృద్ధి చెందుతున్న పెట్ కేర్ మార్కెట్లలో తిరుపతి ఒకటిగా అవతరించింది. ఇన్స్టామార్ట్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా గత ఏడాదితో పోలిస్తే పెట్ కేర్ ఆర్డర్లు 41 శాతం పెరిగాయి. టియర్2, టియర్3 నగరాల్లో ఈ వృద్ధి 96 శాతానికి చేరుకుంది. మొత్తం పెట్ ఫుడ్ డిమాండ్లో దాదాపు 60 శాతం క్యాట్ ఫుడ్దే కాగా, క్యాట్ ఫుడ్ అత్యధికంగా సెర్చ్ చేయబడిన పదంగా నిలిచింది. బర్డ్ ఫుడ్ ఆర్డర్లు 178 శాతం, రాబిట్ ఫుడ్ 130 శాతం వృద్ధిని నమోదు చేశాయి. పెట్ గ్రూమింగ్ విభాగం కూడా వేగంగా విస్తరిస్తోంది. డాగ్ షాంపూ సెర్చ్లు 600 శాతం పెరగగా, గ్రెయిన్ఫ్రీ పెట్ ఫుడ్కు 152 శాతం వృద్ధి నమోదైంది. బెంగళూరు దేశంలో అతిపెద్ద పెట్ ప్యాంపరింగ్ నగరంగా నిలవగా, రాజ్కోట్, పాట్నా, సిలిగురి నగరాలతో పాటు తిరుపతి కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్న పెట్ కేర్ మార్కెట్ల జాబితాలో చోటు దక్కించుకుంది. పెంపుడు జంతువులను కుటుంబ సభ్యులుగా భావిస్తూ వాటి ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రతపై అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల దేశంలో పెట్ పేరెంటింగ్ సంస్కృతి వేగంగా విస్తరిస్తోందని నివేదిక వెల్లడించింది.

## ఎస్వీయూ హెల్త్ సెంటర్లో జెర్రిపోతు కలకలం

**తిరుపతి విద్య, జూన్ 19 ప్రభాతవార్త:**



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్లో శుక్రవారం దాదాపు 15 అడుగుల పొడవైన జెర్రిపోతు కనిపించడం కలకలం రేపింది. ఒక్కసారిగా భారీ పామును చూసిన ఉద్యోగులు, ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న విశ్వవిద్యాలయ రెగ్యులర్ ఉద్యోగి రమణయ్య చాకచక్యంగా స్పందించి, ఎలాంటి ప్రమాదం జరగకుండా ఆ పామును సురక్షితంగా పట్టుకున్నారు. అనంతరం దానిని శేషాచలం అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రమాదాన్ని నివారించిన రమణయ్యను విశ్వవిద్యాలయ అధికారులు అభినందించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అడవి జంతువులు, పాములు అప్పుడప్పుడు సంచరిస్తుండటంతో విద్యార్థులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**-గవర్నర్కు వినతిపత్రం ఇచ్చిన ఎలమంచిలి ప్రవీణ్**



**తిరుపతి విద్య, జూన్ 19 ప్రభాతవార్త :**
దళిత క్రైస్తవుల షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హోదాను పరిరక్షించేందుకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25ను ఖచ్చితంగా అమలు చేయాలని కోరుతూ మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్, బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ నేతృత్వంలోని క్రైస్తవ ప్రతినిధుల బృందం జస్టిస్ (రిటైర్డ్) సయ్యద్ అబ్దుల్ నజీర్ ను శుక్రవారం రాజ్భవన్లో కలిసి వినతిపత్రం సమర్పించింది. సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో సుమారు 30 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. కేవలం క్రైస్తవ మతాన్ని స్వీకరించిన కారణంగా దళితులకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన ఎస్సీ హోదాను నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని ప్రతినిధుల బృందం పేర్కొంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించి, ఆచరించే ప్రాథమిక హక్కు ఉందని, చారిత్రాత్మకంగా దళితులు ఎదుర్కొంటున్న కుల వివక్ష నుంచి రక్షణ కల్పించే హక్కులను మత విశ్వాసాల ఆధారంగా హరించకూడదని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రార్థనలు చేసుకునే దళితుల ప్రాథమిక హక్కుగా ఎస్సీ హోదాను పరిరక్షించడానికే తమ పోరాటమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు నాయుడు దళిత క్రైస్తవులను ఎస్సీ కేటగిరీలో పరిగణించాలని పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచడమే కాకుండా, అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని తెలిపారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా ఇదే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేశారని పేర్కొన్నారు. ఈ రెండు నిర్ణయాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి తగిన నివేదికను పంపించాలని గవర్నర్ను ప్రతినిధుల బృందం కోరింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ బెన్నీ లింగం, పాస్టర్ జార్జి శ్రీమంతాలు, నట్టా నాగేశ్వరరావు, జీవీ శ్రీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

